

పోలీసుల పని ఇదేనా?

# జర్నలిస్ట్ వార్త

TELTEL/2023/87607

అనుక్షణం ప్రజల పక్షం... తెలుగు దిన పత్రిక



WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 1 సంచిక - 314 మంగళవారం 17 డిసెంబర్ 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


## కొత్తగా 10 లక్షల రేషన్ కార్డులు

**31 లక్షల మందికి ప్రయోజనం**

**శాసన మండలిలో మంత్రి ఉత్తమ్ ప్రకటన**



హైదరాబాద్,డిసెంబర్ 16,(జర్నలిస్ట్ వార్త):
ప్రభుత్వ అంచనా ప్రకారం.. కొత్తగా పది లక్షల కొత్త రేషన్ కార్డుల మంజూరు ఉండవచ్చని.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. తద్వారా 31 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. **మిగతాది 2లో...**

## జై శ్రీరామ్ నినాదాలు చేయడం ఎలా నేరపూరిత చర్య?

**మసీదు లోపల నినాదాలు చేసిన వారిని ఎలా గుర్తించారు?**

**ఫిర్యాదుదారున్ని ప్రశ్నించిన సుప్రీంకోర్టు**




న్యూఢిల్లీ,డిసెంబర్ 16,(జర్నలిస్ట్ వార్త):
జై శ్రీరామ్ నినాదాలు చేయడం నేరపూరిత చర్య ఎలా అవుతుందని సుప్రీంకోర్టు సోమవారం ప్రశ్నించింది. మసీదు లోపల నినాదాలు చేశారనే ఆరోపణలతో ఇద్దరు వ్యక్తులపై విచారణను కొట్టివేస్తూ కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పుపై అప్పీల్‌ను **మిగతాది 2లో...**

## జాబ్ క్యాలెండర్ ప్రకారమే నోటిఫికేషన్లు

**ఉద్యోగాల ఖాళీల అంచనా వేసి టీజీపీఎస్సీ ద్వారా పరీక్షలు**

**: డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**



హైదరాబాద్, డిసెంబర్ 16,(జర్నలిస్ట్ వార్త):
తెలంగాణలో ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్లు జాబ్ కేలండర్ ఆధారంగా ఉంటాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఉద్యోగాల ఖాళీలు అంచనా వేసి టీజీపీఎస్సీ ద్వారా పరీక్షలను నిర్వహిస్తామన్నారు. ప్రశ్నపత్రాల లీక్, మాల్ ప్రాక్టీస్ జరుగకుండా పారదర్శకంగా పరీక్షల నిర్వహణ చేపడుతున్నామని తెలిపారు. **మిగతాది 2లో...**

# సర్పంచ్ ల బిల్లులపై రగడ..!





- ప్రభుత్వం తీరుకు నిరసనగా బిఆర్ఎస్ వాకౌట్
- బకాయిల రాష్ట్రసమితి అంటూ సీతక్క కౌంటర్
- బీఏసీ లేకుండానే 2 బిల్లులు
- సభ కనీసం 15 రోజులు నడపాలి
- అసెంబ్లీలో ప్రభుత్వ ఆంక్షలపై హరీశ్‌రావు మండిపాటు
- ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డుల ప్రదర్శన
- సభా మర్యాదలు దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారు
- ఆవేదన వ్యక్తం చేసిన శాసనసభ స్పీకర్
- సభా సంప్రదాయాలను విపక్షసభ్యులు పట్టించుకోవట్లేదు
- బీఆర్ఎస్ తీరును ఖండించిన మంత్రులు
- ఎలాంటి నిర్ణయాలు లేకుండానే ముగిసిన బీఏసీ సమావేశం
- బిఎఎసిలో శాసనసభ స్పీకర్ నిర్ణయం

**2లో.**



# లోక్‌సభ ముందుకు నేడు జమిలి బిల్లు

**సభలో ప్రవేశ పెట్టనున్న న్యాయశాఖ మంత్రి**

**అనంతరం జెపిసికి పంపేందుకు సిద్ధం**



న్యూఢిల్లీ,డిసెంబర్ 16,(జర్నలిస్ట్ వార్త):
దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి రూపొందించిన రెండు కీలక బిల్లులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఒకే దేశం-ఒకే ఎన్నిక లక్ష్యంతో దేశమంతా ఒకేసారి నిర్వహించే జమిలి ఎన్నికలపై లోక్‌సభలో బిల్లులను ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమైనట్లు తెలిసింది. మంగళవారం లోక్‌సభలో ఈ బిల్లులను ప్రవేశ పెట్టనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తాజాగా వెల్లడించాయి. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ 129వ రాజ్యాంగ సవరణ బిల్లు కింద జమిలి బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు తెలిపాయి. ఆ తర్వాత దీనిని చర్చ కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపనున్నారు. వాస్తవానికి రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు, కేంద్ర పాలిత ప్రాంత చట్టాల సవరణ బిల్లును సోమవారం సభల **మిగతాది 2లో...**

## మోదీ డిక్టేటర్ గా తయారయ్యేందుకు దగ్గరగా ఉన్నారు: ఖర్గే

**రాజ్యసభలో రాజ్యాంగంపై చర్చ**

**రాజకీయాల్లో మూఢ భక్తి పనికిరాదని సూచన**



డిసెంబర్ 16,(జర్నలిస్ట్ వార్త):
ఏఐసీసీ అధ్యక్షుడు, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే మరోసారి ప్రధాని మోదీని, బీజేపీ టార్గెట్ చేస్తూ విమర్శనాస్త్రాలు సంధించారు. వ్యక్తి పూజ ఎప్పటికీ మంచిది కాదని, ముఖ్యంగా ఓ రాజకీయ నేత పట్ల మూఢ భక్తి ముమ్మాటికీ చేటు అని వ్యాఖ్యానించారు. అలాంటి భక్తి రాజకీయ నేతను నియంతగా మార్చేస్తుందని ఖర్గే హెచ్చరించారు. రాజ్యసభలో రాజ్యాంగంపై చర్చ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."ఓ మతం పట్ల భక్తి ఉంటే అది ఆత్మ శుద్ధి కలిగిస్తుంది. కానీ రాజకీయాల్లో భక్తి ఉంటే అది కచ్చితంగా పతనానికి దారితీస్తుంది... అంతిమంగా ఓ నియంతను తయారుచేస్తుంది. మీరందరూ ఇప్పుడు చేస్తున్నది అదే... మీరు (బీజేపీ శ్రేణులు) డప్పు కొడుతూ ఆయన (మోదీ)ను నియంతృత్వం దిశగా నెడుతున్నారు. ఒకవేళ ఆయన నియంతగా మారేందుకు సిద్ధంగా ఉంటే మాత్రం నేను కోరేది ఒక్కటే... ప్రజాస్వామ్యం ఎప్పటికీ నియంతృత్వ ఛాయల్లో మనుగడ సాగించరాదు... రాజ్యాంగంపై విశ్వాసం ఉన్నవారందరూ అందులోని సిద్ధాంతాలకు కట్టుబడి ఉండాలి" అని ఖర్గే స్పష్టం చేశారు.

# కెటిఆర్ అరెస్టుకు రంగం సిద్ధం




- విచారణకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ● ప్రధానకుంభకోణాలు ప్రజల ముందుకు తెస్తాం
- ఐఎఎస్అధికారి అర్వింద్ కుమార్‌పై విచారణకు ప్రభుత్వం అనుమతిచ్చింది
- మొదటిదశలోముగ్గురు నుంచి నలుగురితోపాటు ఏజెన్సీలపైనాకేసులు
- ఎసిబి దగ్గర అన్ని సమాధానాలున్నాయి
- అసెంబ్లీలో బిఆర్ఎస్‌నేతలు గుండాల మాదిరిగా వ్యవహరిస్తున్నారు
- మీడియాతో మంత్రి పొంగులేటి చిట్‌చాట్

హైదరాబాద్:డిసెంబర్ 16,(జర్నలిస్ట్ వార్త):
ఈకార్ రేసు అవినీతి వ్యవహారంపై విచారణకు గవర్నర్ నుంచి అనుమతి వచ్చిందని, దానిపై దర్యాప్తు చట్టప్రకారం జరుగుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. న్యాయ నిపుణుల సలహాతో గవర్నర్ అనుమతి ఇచ్చారని, నేడో, రేపో సిఎస్ ద్వారా ఎసిబికి పంపిస్తామని వెల్లడించారు. కేబినెట్ భేటీ అనంతరం సోమవారం సాయంత్రం అసెంబ్లీ హాల్‌లో మంత్రి పొంగులేటి మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇక చట్టం తన పని తాను చేసుకుంటూ వెళుతుందన్నారు. ఈ కార్ రేస్‌లో ఐఎఎస్ అరవింద్‌కుమార్‌పై విచారణకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, **మిగతాది 2లో...**

# మార్చి 5నుంచి ఇంటర్ పరీక్షలు

**ఫిబ్రవరి 3 నుంచి ప్రాక్టికల్స్**

**తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల**



హైదరాబాద్:డిసెంబర్ 16,(జర్నలిస్ట్ వార్త):
తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. వచ్చే ఏడాది మార్చి 5 నుంచి 25 వరకు పరీక్షలు జరగనున్నాయి. ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. జనవరి 29న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్ పరీక్ష, 30న పర్యావరణ పరీక్ష జరగనుంది. ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షను ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు జనవరి 1న, సెకండియర్ విద్యార్థులకు ఫిబ్రవరి 1న నిర్వహించనున్నారు. రెగ్యులర్, ఒకేషనల్ విద్యార్థులకు ఒకేసారి ఈ పరీక్షను నిర్వహిస్తారు.
**మిగతాది 2లో...**

## రేపు కాంగ్రెస్ ఛలో రాజ్ భవన్...

**పాల్గొననున్న సీఎం రేవంత్ రెడ్డి**

**అదానీ, మణిపూర్ అంశాలను నిరసిస్తూ ఛలో రాజ్ భవన్**

**నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి ర్యాలీగా వెళ్లనున్న నేతలు**



హైదరాబాద్:డిసెంబర్ 16,(జర్నలిస్ట్ వార్త):
రేపు ఛలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహించాలని తెలంగాణ పీసీసీ నిర్ణయించింది. టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నేతలు పాల్గొననున్నారు.గౌతమ్ అదానీ, మణిపూర్ అంశాలపై ప్రధాని నరేంద్రమోదీ వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ ఈ ఛలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. గౌతమ్ అదానీ ఆర్థిక అవకతవకలకు పాల్పడినట్లు అమెరికాలో కేసు నమోదైన విషయం సంచలనంగా మారిన విషయం తెలిసిందే. అలాగే మణిపూర్‌లో అల్లర్లు జరిగినప్పటికీ ప్రధాని మోదీ ఇప్పటి వరకు అక్కడకు వెళ్లలేదని కాంగ్రెస్ ఆరోపిస్తోంది.వీటిని నిరసిస్తూ ఛలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఏఐసీసీ పిలుపునిచ్చింది. దీంతో 18వ తేదీ ఉదయం 11 గంటలకు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహం నుంచి ర్యాలీగా రాజ్ భవన్‌కు వెళ్లనున్నారు.

# సర్పంచ్ ల బిల్లులపై రగడ.!

హైదరాబాద్:డిసెంబర్ 16,(జర్నలిస్ట్ వార్త): హరీశ్ రావు ప్రభుత్వ తీరును తప్పుపట్టారు. బీఏసీ లేకుండానే 2 బిల్లులు ప్రవేశపెట్టి, చర్చ పెట్టడం సంప్రదాయ విరుద్ధమని, కనీసం బీఏసీ మీటింగ్‌లో ఎన్ని రోజులు సభ నడుపుతారో కూడా స్పష్టంగా చెప్పడం లేదన్నారు. సభ కనీసం 15 రోజులు నడపాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం మాత్రం 3, 4 రోజులు సభ నడుపుతామని చెబుతోందని ఇలా అయితే ప్రజా సమస్యలపై చర్చ ఎలా సాధ్యమని ప్రశ్నించారు. అసెంబ్లీలో ప్రభుత్వ ఆంక్షలపై కూడా హరీశ్ రావు మండి పడ్డారు. తొలిరోజు టీ షర్టులతో వస్తే ఎందుకు ఆపారని మీటింగ్?లో నిలదీశామని హరీశ్‌రావు తెలిపారు. టీషర్టుతో పార్లమెంటుకు రాహుల్ వెళ్లట్లేదా అని ప్రశ్నించారు. లగచర్ల రైతులకు బేడీలపై చర్చించాలంటే స్పందించట్లేదన్నారు. సభలో పర్యాటకం కంటే లగచర్ల రైతులపై చర్చే ముఖ్యమని చెప్పామన్నారు. ప్రతి రోజూ జీరో అవర్ ఉండాలని కోరినట్లు హరీశ్‌రావు తెలిపారు.అయితే ఈ ఆరోపణలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖండించారు. అసెంబ్లీ నిబంధనల మేరకే బీఏసీ జరిగిందని స్పష్టం చేశారు. బీఏసీలో బీఆర్ఎస్ వ్యవహరించిన తీరు సరిగ్గాలేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. అసెంబ్లీ లాబీలో ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. అసెంబ్లీ ఎన్ని రోజులు నడపాలన్నది స్పీకర్ నిర్ణయిస్తారని, ఈ విషయం పదేళ్లు పాలించిన వారికి ఇది తెలియదా అంటూ ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హరీష్‌రావు చెప్పినట్లు సభ పనిదినాలు ఉండాలంటే ఎలా అని ప్రశ్నించారు. తాను ఎల్‌వోపీగా ఉన్నప్పుడు గత ప్రభుత్వం ఇలాగే చేసిందన్న విషయం తనకు తెలియదా అన్నారు. ఇప్పుడు కూడా సభ ఎన్ని రోజులు జరపాలో స్పీకరే నిర్ణయిస్తారని తేల్చి చెప్పారు.శాసనసభలో విపక్ష సభ్యుల నినాదాల మధ్య సభ రేపటికి వాయిదా పడింది. సభా మర్యాదలు దెబ్బతీసేలా సభ్యులు వ్యవహరిస్తున్నారని స్పీకర్? ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మధ్యాహ్నం అసెంబ్లీలోని స్పీకర్ ఛాంబర్‌లో బీఏసీ సమావేశమైంది. అయితే బీఏసీ సమావేశం నుంచి బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు వాకౌట్ చేశారు. సభా పని దినాలు, సబ్జెక్ట్‌పై క్లారిటీ ఇవ్వనందుకు వాకౌట్ చేసిన బీఆర్ఎస్ ప్రకటించింది. మరోవైపు టీ షర్ట్స్‌పై బీఏసీలో వాడి వేడి చర్చ జరిగింది. టీ షర్ట్స్ వేసుకుని వస్తే తప్పేంటని బీఆర్ఎస్ సభ్యులు ప్రశ్నించారు. పార్లమెంట్‌కు రాహుల్ గాంధీ టీ షర్ట్స్ వేసుకుని వెళ్లడం లేదా అని సమావేశంలో హరీష్ రావు ప్రశ్నించారు. బీఏసీ సమావేశంపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. గంట సేపు సమావేశం జరిగినా సభ పనిదినాలపై స్పష్టత ఇవ్వడం లేదని ఆయన అన్నారు. అందుకే బీఏసీ నుంచి వాకౌట్ చేసినట్ల మాజీ మంత్రి తెలిపారు. 'మేము 15రోజులు సభ పెట్టాలని అడిగాము. సభను నాలుగైదు రోజులే నడిపే మూడ్‌లో ఉన్నారు. మమ్మల్ని అడ్వయిజ్ మాత్రమే ఇవ్వాలని సీఎం అన్నారు. కేవలం సలహా మాత్రమే ఇవ్వాలని అంటున్నారు. ఇదే విషయంపై ఎంఐఎం కూడా వాక్ ఔట్ చేసింది. ప్రోటోకాల్ పాటించడం లేదని స్పీకర్‌కు చెప్పాం. బీఏసీ పెట్టకుండానే బిల్స్ ఎలా పెడతారు అని అడిగాము. పెళ్ళిళ్లు ఉన్నాయని సభ పెట్టకపోవడం ఏంటని అడిగాము. కనీసం 15 రోజులు ఈసారి సభ నడపాలని బీఆర్ఎస్ నుంచి అడిగాం. ప్రతిరోజూ జీరో అవర్ పెట్టాలని అడిగాం. టీషర్ట్‌లతో ఎందుకు రానియడం లేదని గట్టిగా అడిగాము. మీ నాయకుడు రాహుల్ గాంధీ టీ షర్ట్‌లతో వెళ్ళాడు కదా అని గుర్తు చేశాము. బీఏసీ అంటే బిస్కెట్ అండ్ చాయ్ లాగా చేశారు' అంటూ హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు.బీఏసీ అంటే బిస్కెట్ అండ్ చాయ్ లాగా చేశారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. స్పీకర్ ఛాంబర్ లో బీఏసీ భేటీ జరిగింది. ఈ సభలో సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం హరీష్ రావు, ఎంఐఎం సభ్యులు హాజరయ్యారు. కాగా.. సభలో మీరు కేవలం సలహా మాత్రమే ఇవ్వాలని అనడంతో బీఆర్ఎస్ వాకౌట్ చేసిందన్నారు. ఇదే విషయంపై ఎంఐఎం కూడా వాక్ ఔట్ చేసిందని హరీష్ రావు తెలిపారు. సభ పని దినాలు అజెండా పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని నిరసన తెలిపామన్నారు. సభ గంటన్నర పాటు కొనసాగిందన్నారు. సభలో మంత్రి ప్రసంగిస్తున్న సమయంలో బీఆర్ఎస్? సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులను ప్రదర్శించారు. దీంతో సభ్యుల వద్ద ప్లకార్డులను తీసుకురావాలని మార్షల్స్?కు స్పీకర్? ఆదేశించారు. ప్లకార్డులను మార్షల్స్?కు ఇస్తే మాట్లాడే అవకాశమిస్తామని స్పీకర్? సభ్యులకు సూచించారు. విపక్ష సభ్యుల నినాదాల మధ్య సభను రేపటికి వాయిదా వేశారు. శాసనసభలో బీఆర్ఎస్? నేతల తీరును ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్? బాబులు ఖండించారు. పర్యాటక అంశంపై మంత్రి మాట్లాడుతుంటే అడ్డుకున్నారని మండిపడ్డారు. సభా సంప్రదాయాలను విపక్షసభ్యులు పట్టించుకోవట్లేదని ఆక్షేపించారు. సభా మర్యాదకు భంగం కలిగించడం సరికాదని భట్టి విక్రమార్క హితవుపలికారు. సభాపతిపై విపక్ష సభ్యులకు గౌరవం ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మరోవైపు శాసనసభలో బీఆర్ఎస్ నాయకులు ప్లకార్డులు ప్రదర్శించడాన్ని మంత్రి శ్రీధర్?బాబు తప్పుపట్టారు. సభా సంప్రదాయాలను విపక్షాలు గౌరవించట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్పీకర్? ఆదేశాలను సభ్యులు పక్కనపెట్టడం సరికాదన్నారు. విపక్షాలు లేవనెత్తిన ప్రతి అంశంలో ప్రభుత్వం జవాబిస్తుందన్నారు. బీఏసీ భేటీలో విపక్షాలు అభిప్రాయాలు తీసుకున్నారని తెలిపారు. విపక్షసభ్యులు సభా సమయం వృథా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మరో ఐదు రోజుల పాటు జరుగనున్నాయి. ఈ మేరకు బీఏసీలో నిర్ణయం తీసుకున్నారు. ఈనెల 21 వరకు అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి.

# కొత్తగా 10 లక్షల రేషన్ కార్డులు

(మొదటి పేజి తరువాయి)

కొత్త రేషన్ కార్డుల మంజూరికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేను కుడా ఆధారం చేసుకుంటామన్నారు. కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరీతో.. ప్రభుత్వంపై అదనంగా రూ.956 కోట్ల భారం పడుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డులను జారీ చెయ్యబోతున్నట్లు ఉత్తమ్ వెల్లడించారు ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులలో అదనపు పేర్ల నమోదుకు.. మీ సేవ కేంద్రం ద్వారా గడిచిన పదేళ్లుగా వచ్చిన 18 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ ఉపసంఘం నియమించారని చెప్పారు. తనను ఛైర్మన్‌గా, సహచర మంత్రులు దామోదరం రాజనరసింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు సభ్యులుగా ఉన్నారని వెల్లడించారు. ఈ ఉప సంఘం పలుమార్లు సమావేశమై.. సిఫారసులను కేబినెట్ ఆమోదం కోసం పంపించినట్లు తెలిపారుతెల్ల రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియలో సుప్రీంకోర్టుకు సక్సేనా కమిటీ సమర్పించిన సిఫారసులను పరిగణనలోకి తీసుకున్నట్లు ఉత్తమ్ చెప్పారు. అంతే గాకుండా రాష్ట్రంలోని శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లోక్‌సభ, రాజ్యసభ సభ్యుల నుండి సేకరించిన సూచనలను కుడా మంత్రివర్గ ఉప సంఘం పరిగణనలోకి తీసుకున్నట్లు ఆయన చెప్పారు. వీటన్నింటినీ అధ్యయనం చేసిన ఉపసంఘం.. కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరికి అర్హతా ప్రమాణాలు నిర్ణయిస్తూ చేసిన సిఫారసులు.. కేబినెట్ ముందుంచినట్లు ఆయన వివరించారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న చౌక ధరల దుకాణాల డీలర్ల భర్తీ ప్రక్రియను చేబడతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. కొత్తగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీలతో పాటు తాండాలలో కుడా చౌక ధరల దుకాణాల ఏర్పాటు చేస్తామన్నారు. చౌక ధరల దుకాణాల ద్వారా ఇప్పటి వరకు పంపిణీ చేస్తున్న దొడ్డు రకం బియ్యాన్ని ప్రజలెవ్వరు వినియోగించక పోవడంతో.. దారి మళ్ళుతున్న వాస్తవాన్ని ప్రభుత్వం గుర్తించిందన్నారు. అందుకే తెల్ల రేషన్ కార్డు దారులందరికి ఇకపై సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు స్పష్టం చేశారు.తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా ప్రాంతంలో.. 91 లక్షల 68 వేల 231 రేషన్ కార్డులు ఉందేవన్నారు. మొత్తం లబ్ధిదారుల సంఖ్య 3.38 కోట్లని ఆయన సభకు వివరించారు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం ఇక్కడి నుండి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు తమ తమ ప్రాంతాలకు తిరిగి వెళ్లారని.. 2 లక్షల 46 వేల 324 రేషన్ కార్డులు రద్దు అయినట్లు ఉత్తమ్ వెల్లడించారు. తెలంగాణా ఏర్పడ్డాక 2.7 కోట్ల లబ్ధిదారులకు గాను మొత్తం 89 లక్షల 21 వేల 907 తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు.

# జై శ్రీరామ్ నినాదాలు చేయడం ఎలా నేరపూరిత చర్య?

(మొదటి పేజి తరువాయి)

సమీక్షిస్తూ న్యాయమూర్తులు పంకజ్ మిథాల్, సందీప్ మెహతా ఈ అంశాన్ని లేవనెత్తారు. మసీదు లోపల 'జై శ్రీరామ్' నినాదాలు చేసిన ఇద్దరు వ్యక్తులపై విచారణను రద్దు చేసిన కర్ణాటక హైకోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ చేపట్టిన భారత అత్యున్నత న్యాయస్థాన ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. హైదర్ అలీ సిఎం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఒక నిర్దిష్ట మతపరమైన పదబంధాన్ని లేదా పేరును అరుస్తుంటే అది ఎలా నేరం అని బెంచ్ ప్రశ్నించింది. మసీదు లోపలికి వచ్చి నినాదాలు చేసిన వారిని ఎలా గుర్తించారని సుప్రీంకోర్టు ఫిర్యాదుదారుని ప్రశ్నించింది. విచారణ సందర్భంగా, పిటిషనర్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది దేవదత్ కామత్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది.ఈ ప్రతివాదులను ఎలా గుర్తిస్తారు? అవన్నీ సీసీటీవీలో రికార్డయ్యాయని అంటున్నారు. లోపలికి వచ్చిన వ్యక్తులను ఎవరు గుర్తించారని బెంచ్ ప్రశ్నించింది. భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 503 లేదా సెక్షన్ 447లోని నిబంధనలను అభియోగాలు తాకడం లేదని హైకోర్టు గుర్తించిందని ధర్మాసనం పేర్కొంది. భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 503 క్రిమినల్ బెదిరింపులకు సంబంధించిందని, అయితే సెక్షన్ 447 నేరపూరిత అతిక్రమణకు శిక్షను సూచిస్తుందని సుప్రీంకోర్టు పేర్కొంది. ఫిర్యాదును ప్రస్తావిస్తూ, ఎఫ్ఐఆర్ నేరాల ఎన్‌సైక్లోపీడియా కాదని కామత్ అన్నారు. మసీదులోకి ప్రవేశించిన అసలు వ్యక్తులను మీరు గుర్తించగలిగారా? దీనిపై రాష్ట్ర పోలీసులు వివరణ ఇవ్వాల్సి ఉంటుందని కామత్ అన్నారు. దీనిపై ధర్మాసనం పిటిషన్ కాపీని రాష్ట్రానికి ఇవ్వాలని పిటిషనర్‌ను కోరగా, కేసు తదుపరి విచారణను 2025 జనవరికి వాయిదా వేసింది.అంతకుముందు సెప్టెంబర్ 13న, ఈ కేసులో ఇద్దరు వ్యక్తులపై క్రిమినల్ ప్రొసీడింగ్‌లను కర్ణాటక హైకోర్టు రద్దు చేసింది. ఎవరైనా 'జై శ్రీరామ్' అంటూ నినాదాలు చేస్తే ఏ వర్గానికి చెందిన వారి మనోభావాలను ఎలా దెబ్బతీస్తారన్నది అర్థం కావడం లేదని కర్ణాటక హైకోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ ఘటనలో ఎలాంటి ప్రజా విఘాతం లేదా ఎలాంటి చీలిక ఏర్పడినట్లు ఎలాంటి ఆరోపణలు లేవని వ్యాఖ్యానించింది. ఐపిసి సెక్షన్ 506 ప్రకారం నేరపూరిత బెదిరింపు నేరానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ఎవరో కూడా ఫిర్యాదుదారు చూపలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. మసీదులోకి ప్రవేశించి మతపరమైన నినాదాలు చేశారనే ఆరోపణలతో ఇద్దరు వ్యక్తులు దాఖలు చేసిన పిటిషన్‌పై కర్ణాటక హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్, ప్రొసీడింగ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటన 2023 సెప్టెంబర్ 24న జరిగింది. పుత్తూరు సర్కిల్‌లోని కడప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మసీదులోకి ప్రవేశించి 'జై శ్రీరామ్' నినాదాలు చేయడంతో బెదిరింపులకు దిగారని ఫిర్యాదుదారు ఆరోపించారు. ఎలాంటి ఆరోపణ చేసిన నేరాలకు సంబంధించిన ఆధారాలు లేకుండా, పిటిషనర్‌లపై విచారణ కొనసాగించడం చట్టపరమైన దుర్వినియోగం అవుతుందని, న్యాయపరమైన అనుచితానికి దారి తీస్తుందని హైకోర్టు నిర్ధారించింది.

# లోక్‌సభ ముందుకు నేడు జమిలి బిల్లు

(మొదటి పేజి తరువాయి)

ప్రవేశ పెట్టనున్నట్లు ముందుగా వార్తలు వచ్చాయి. అయితే తాజాగా రివైజ్ చేసిన లోక్‌సభ బిజినెస్ జాబితాలో వీటిని తొలగించారు. లోక్‌సభ కార్యదర్శి విడుదల చేసిన రివైజ్డ్ జాబితాలో సోమవారం ఈ రెండు బిల్లులకు సంబంధించిన అజెండాను పెట్టలేదు. దీంతో ఈ బిల్లులు నేడు సభ ముందుకు రాలేదు. మంగళవారం ఈ బిల్లులు లోక్‌షభ ముందుకు రానున్నట్లు ప్రభుత్వ వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడమే జమిలి ఎన్నికల ప్రధాన ఉద్దేశం. వాస్తవానికి మన దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ కొత్తదేమీ కాదు. 1952లో తొలి సాధారణ ఎన్నికలు మొదలుకొని, 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే అనంతర కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం తదితర కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది. ఈ క్రమంలో మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకు ఉద్దేశించిన 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' ప్రణాళికకు శ్రీకారం చుట్టారు. ఎట్టకేలకు పార్లమెంట్ ముందుకు ఈ బిల్లు రానుంది. దీనికోసం ప్రతిపాదించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా మరో బిల్లును కేంద్రం మంగళవారం లోక్‌సభ లో ప్రవేశపెట్టనుంది. జమిలి ఎన్నికల నిర్వహణపై అనేక అనుమానాలు నెలకొన్నవేళ దీనిపై విస్తృత సంప్రదింపుల కోసం బిల్లులను జాయింట్ పార్లమెంటరీ కమిటీ (ఏఖఅ)కి పంపించాలని స్పీకర్ ఓం బిర్లాను కేంద్రమంత్రి అభ్యర్థించనున్నారు. అనంతరం దీనిపై ప్యానెల్ కమిటీ ఏర్పాటుకు సభ్యులను ప్రతిపాదించాలని సభాపతి పార్టీలను కోరనున్నారు. సాయంత్రానికి కమిటీ సభ్యులను ప్రకటించే అవకాశం ఉంది. పార్లమెంట్‌లో పార్టీల సంఖ్యాబలం ఆధారంగా కమిటీలో వారికి చోటు దక్కుతుంది. అంటే అతిపెద్ద పార్టీ అయిన భాజపా నుంచి ఒక ఎంపీ కమిటీ ఛైర్మన్‌గా ఉంటారు. తొలుత ఈ ప్రతిపాదిత కమిటీకి 90 రోజుల సమయం కేటాయిస్తారు. అవసరాన్ని బట్టి ఆ తర్వాత దాన్ని పొడిగిస్తారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలతో పాటే స్థానిక సంస్థల ఎన్నికలనూ నిర్వహించాలని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆధ్వర్యంలోని కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో జమిలి ప్రణాళికకు ఇటీవల కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. స్థానిక సంస్థల ఎన్నికల విషయాన్ని ప్రస్తుతానికి పక్కనబెట్టి.. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కోసం రూపొందించిన రెండు బిల్లులను కేంద్ర కేబినెట్ ఈనెల 12న ఆమోదించింది. వీటిని ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే లోక్‌సభ ముందుకుతీసుకురావాలని కేంద్రం కృతనిశ్చయంతో ఉంది. ప్రస్తుత శీతాకాల సమావేశాలు ఈనెల 20తో ముగియనున్నాయి.

# జాబ్ క్యాలెండర్ ప్రకారమే నోటిఫికేషన్లు


(మొదటి పేజి తరువాయి)

శాసన మండలిలో ఆయన మాట్లాడారు. ఉద్యోగాల భర్తీ కోసమే జాబ్ క్యాలెండర్ ప్రకటించామని దశలవారీగా భర్తీ చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో నియామకాలు చేపడతామన్నారు. కాగా, 'అదిగో జాబ్ క్యాలెండర్.. ఇదిగో జాబ్ క్యాలెండర్' అంటూ నిరుద్యోగులను ఊరించిన రేవంత్‌రెడ్డి సర్కారు, ఈ ఏడాది ఆగస్టు 3న గత అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఖాళీల వివరాల్లేని.. నోటిఫికేషన్, పరీక్షల తేదీల్లేని జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి ఉసూరుమనిపించింది. జాబ్ క్యాలెండర్‌లో మొత్తం 20 రకాల షెడ్యూళ్లను ప్రకటించగా వీటిలో అర్హత పరీక్ష అయిన టెట్ రెండు సార్లు ఉన్నది. మిగతా 18లో గ్రూప్-1, 2, 3 నోటిఫికేషన్లు గతంలో జారీ అయినవే కావడం గమనార్హం. పరీక్షలు మాత్రమే నిర్వహించాల్సి ఉన్న వీటిని కూడా కొత్త జాబ్ క్యాలెండర్‌లో ప్రకటించి కాంగ్రెస్ సర్కారు తన ఖాతాలో వేసుకున్నది. యూపీఎస్సీ ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తుంది. నోటిఫికేషన్ తేదీ, దరఖాస్తు గడువు, రాత పరీక్ష తేదీ లాంటి పూర్తి వివరాలు అందులో పొందుపరుస్తుంది. కానీ రేవంత్ సర్కారు ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌లో ఇవేవీ లేవు. కేవలం ఫలానా నెలలో నోటిఫికేషన్ ఇస్తాం.. ఫలానా నెలలో పరీక్ష నిర్వహిస్తామన్న వివరాలు మాత్రమే ప్రకటించారు.

# మార్చి 5నుంచి ఇంటర్ పరీక్షలు

(మొదటి పేజి తరువాయి)

ఇంటర్ రెగ్యులర్, ఒకేషనల్ విద్యార్థులకు ఫిబ్రవరి 3, 2025 నుంచి ఫిబ్రవరి 22, 2025 వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. రెండు సెషన్లలో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి. మరోవైపు ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల టైమ్ టేబుల్ విడుదలైంది. మార్చి 1నుంచి ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా ప్రకటించారు. ఇంటర్మీడియట్ రెగ్యులర్,ఒకేషనల్ విద్యార్థులకు మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు 9 గంటల నుంచి 12 గంటల వరకు జరుగుతాయి.



**తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యుల్ ఇదే..**

**ఫస్ట్ ఇయర్ పరీక్షల తేదీలు ఇవే**

05-03-2025 - పార్ట్-2 సెకండ్ ల్యాంగ్వేజ్

07-03-2025 - పార్ట్-1 ఇంగ్లీష్ పేపర్

11-03-2025 - మాథ్స్ పేపర్ 1%ూ%, బోటని పపెర్-1 , పొలిటికల్ సైన్స్ పేపర్-1

13-03-2025 - మ్యాథ్స్ పేపర్ 1%దీ% , జూలాజి పేపర్ -1, హిస్టరీ పేపర్-1

17-03-2025 - ఫిజిక్స్ , ఎకనామిక్స్

19-03-2025 - కెమిస్ట్రీ , కామర్స్

సెకెండ్ ఇయర్ పరీక్షల తేదీలు ఇవే

06-03-2025 - పార్ట్-2 సెకండ్ ల్యాంగ్వేజ్

10- 03-2025 - పార్ట్-1 ఇంగ్లీష్

12-03-2025 - మాథ్స్ పేపర్ 2%ూ%, బోటని , పొలిటికల్ సైన్స్

15-03-2025 - మ్యాథ్స్ పేపర్ 2%దీ% , జూలాజి, హిస్టరీ

18-03-2025 - ఫిజిక్స్ , ఎకనామిక్స్

20-03-2025 - కెమిస్ట్రీ , కామర్స్

# కౌశిక్ రెడ్డి మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్న పోలీసులు...

### తప్పుబట్టిన హైకోర్టు

### బంజారాహిల్స్ సీఐ విధులకు ఆటంకం కలిగించారంటూ కౌశిక్ రెడ్డిపై కేసు

### విచారణలో భాగంగా ఫోన్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు

హైదరాబాద్:డిసెంబర్ 16,(జర్నలిస్ట్ వార్త):నోటీసులు ఇవ్వకుండా తన మొబైల్ తీసుకున్నారని కౌశిక్ రెడ్డి పిటిషన్‌హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మొబైల్‌ను తిరిగి ఇచ్చేయాలని తెలంగాణ హైకోర్టు పోలీసులను ఆదేశించింది. బంజారాహిల్స్ సీఐ విధులకు ఆటంకం కలిగించారంటూ పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి పోలీసులు... ఎమ్మెల్యే మొబైల్‌ను స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో భాగంగా అతని మొబైల్‌ను తీసుకున్నారు.అయితే పోలీసులు తన మొబైల్‌ను లాక్కున్నారని, కనీసం తనకు నోటీసులు కూడా ఇవ్వలేదని కౌశిక్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై హైకోర్టు ఈరోజు విచారణ జరిపింది.ఈ మొబైల్‌ను ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపించాల్సి ఉందని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆయన కుట్రలు పన్నుతున్నారన్నారు. అయితే ఫోన్ సీజ్ చేయాల్సి వస్తే నిబంధనల ప్రకారం నోటీసులు ఇచ్చి తీసుకోవాలని హైకోర్టు స్పష్టం చేసింది. మొబైల్ ను ఆయనకు తిరిగి ఇచ్చేయాలని ఆదేశించింది.

# కెటిఆర్ అరెస్టుకు రంగం సిద్ధం

(మొదటి పేజి తరువాయి)

మాజీ మంత్రి కెటిఆర్ అరెస్టుపై తానేమీ వ్యాఖ్యానించబోనని ఆయన తెలిపారు. ఈ కారు రేస్‌లో మొదటి వి డతలో ముగ్గురి నుంచి నలుగురు ఉన్నారని, ఏజెన్సీల మీద కూడా కేసులు అవుతాయని, ఈ కారు రేస్‌లో పెద్ద మొత్తంలో చేతులు మారాయని మంత్రి ఆరోపించారు. కొంతమంది అహంకార పూరితమైన మాటలు మాట్లాడుతున్నారని, ఈ కారు రేస్‌లో జరిగిన దోపిడీ, వారి స్వలాభం కోసం చేసిన పనులపై తాము కేబినెట్‌లో చర్చించామన్నారు. ఈ కారు రేస్ అవినీతిపై ఏసిబి దగ్గర సమాధానం ఉందని ఆయన అన్నారు. తీగ లాగితే డొంక కదులుతుందని ఆయన పేర్కొన్నారు. తాము అన్నది తుస్సు బాంబులు అయితే బిఆర్ఎస్ నాయకులు ఢిల్లీకి వెళ్లి ఎందుకు వెళుతున్నారని, వారు ఎందుకు భయ పడుతున్నారని ఆయన ప్రశ్నించారు. సభలో బిఆర్ఎస్ నాయకులు గుండాల మాదిరిగా ప్రవర్తిస్తున్నారన్నారు. వారికి డిబెట్ చేసే ధైర్యం లేకనే ప్లకార్డులు పట్టుకుని వెల్‌లోకి వస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జైలు తరువాత పాదయాత్ర చేస్తారా మోకాళ్ల యాత్ర చేస్తారా వాళ్ల ఇష్టమని మంత్రి ఎద్దేవా చేశారు. విద్యుత్ కమిషన్‌పై సమయం వచ్చినప్పుడు అన్నీ బయటపడతాయని ఆయన తెలిపారు. కేబినెట్ భేటీలో కొన్ని బిల్లులపై చర్చించామని మంత్రి తెలిపారు. ఈ సమావేశాల్లో ఆర్ఓఆర్ బిల్లును ప్రవేశపెడతామని ఆయన పేర్కొన్నారు.

# పోలీసుల పని ఇదేనా?

- అన్ని శాఖలకు అనుసంధానంగా పనిచేస్తున్నారా?
- సుబేదారి పోలీసుల అదుపులో 5 ట్రాక్టర్లు
- మరి మైనింగ్ అధికారులు ఏం చేస్తున్నారు?
- సంబంధిత అధికారులేమో ట్రాక్టర్లు పట్టుకునేది లేదు
- పోలీసు అధికారులేమో ట్రాక్టర్లు అడ్డుకుంటున్నారు
- పోలీసులు మైనింగ్ అధికారులకు శ్రమను తగ్గిస్తున్నారు
- ఆకేరు వాగు లూటీ పోయింది.

వ్యవసాయ భూములు తవ్వడం ప్రారంభించారు

- అక్రమ దందాలో మైనింగ్ అధికారుల అంతర్గత ప్రోత్సాహం




**వరంగల్ బ్యూరో, డిసెంబర్ 16,(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ పరిధిలోని సుబేదారి పోలీస్ స్టేషన్ లో 5 ఇసుక ట్రాక్టర్లు ఉన్నాయి. ప్రతీ పోలీస్ స్టేషన్లో దాదాపుగా 5 నుంచి 10 వరకు ఇసుక ట్రాక్టర్లు పోలీసుల అదుపులో ఉంటాయి. వాస్తవానికి ఇసుక ట్రాక్టర్ల పట్టుకోవడం పోలీసుల పనేనా? అన్న విషయం ప్రశ్నార్థకంగా మారింది. నిజానికి చెప్పాలంటే పోలీసులకు లా అండ్ ఆర్డర్ విధులు నిర్వర్తించడానికి సమయం సరిపోయే ప్రసక్తి ఉండదు. అలాంటిది ప్రత్యేకంగా చొరవ తీసుకుని అనుమతులు లేని అక్రమ రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్లను ఎందుకు అదుపులోకి తీసుకుంటున్నారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం కేసుల టార్గెట్ పూర్తి చేయడానికే ఇలాంటి కేసులపై దృష్టి పెడుతున్నారా? లేదంటే అన్ని శాఖలకు అనుసంధానంగా పోలీస్ అధికారులు విధులు నిర్వర్తిస్తున్నారా? ఏమిటన్న విషయం ప్రశ్నర్ధకమైంది. ఎక్కడ చూసినా ఆకేరు ఆగు పరిసర ప్రాంతంలో జరుగుతున్న ఇసుక రవాణాపై పోలీస్ అధికారులే చొరవ తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా తాము నిర్వర్తించాల్సిన విధులను పోలీసు అధికారులు కొనసాగిస్తున్నప్పుడు తమకు చిన్న తిప్పలు ఏమిటని మైనింగ్ అధికారులు పని తప్పించుకుంటున్నారు. కనీసం సంవత్సరానికి ఒక్కసారైనా తవ్వకాల ప్రాంతాలను మైనింగ్ అధికారులు పర్యవేక్షించిన పాపాన పోవడం లేదు. తవ్వకాసురులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో మూడు పువ్వులు ఆరు కాయలుగా అక్రమ రవాణా కొనసాగుతుందన్న ప్రచారం జరుగుతుంది. గత కొంతకాలంగా అక్రమార్కులలో పెద్ద మనుషులుగా వ్యవహరించేవారు మైనింగ్ అధికారులను కలుస్తూ వారి ప్రోత్సాహం తీసుకుంటున్నారని ఆరోపణలు ప్రచారమౌతున్నాయి.

## మైనింగ్ అధికారులకు పని భారం తగ్గిస్తున్న పోలీసులు

చాలాకాలంగా కొనసాగుతున్న ప్రభుత్వ నిషేధిత అక్రమ ఇసుక రవాణా అడ్డుకునేందుకు పోలీస్ అధికారులు కంకణం కట్టారు. మైనింగ్ శాఖ సంబంధిత అధికారులు వరంగల్ జిల్లాలో పని భారం తగ్గించుకుంటున్నారనడానికి ఆశ్చర్యం లేకపోయింది. దాదాపుగా వరంగల్, హనుమకొండ జిల్లాల పరిధిలోని ప్రతి పోలీస్ స్టేషన్లలో దాదాపుగా ఇసుక ట్రాక్టర్లు కనిపిస్తేనే ఉంటాయి. ఇలా ప్రతి పోలీస్ స్టేషన్ అధికారులు కష్టపడి అక్రమ రవాణా అడ్డుకొని కేసులు పెట్టడం వల్ల, మైనింగ్ అధికారులకు ఎక్కువ శాతం పని భారం తగ్గుతుంది. పోలీసు అధికారులు పని భారం పెంచుకోవడానికి, మైనింగ్ అధికారులు పని భారం తగ్గించుకోవడానికి గల వ్యత్యాసం ఏమిటన్న విషయం తెలియాల్సి ఉంది. ప్రభుత్వ ఉద్యోగులుగా వ్యవహరిస్తూ వేతనాలు పొందుతున్న వారు తమ విధుల పట్ల కృతజ్ఞతా భావం కలిగి ఉండాలి. కనీసం సంవత్సరానికి ఒకటి రెండు సార్లు తవ్వకాల నిర్వహణపై దృష్టి పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటే బాగుంటుంది. కనీసం కన్నీటి చూసిన పాపాన పోకపోవడంతో తవ్వకాసురుల ఇష్టారాజ్యం కొనసాగుతోంది. అనుమతులు లేని అక్రమ తవ్వకాల నిర్వాహనతో అక్రమార్కులు లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారు. వచ్చిన సంపాదనలో కొంతమేర సంబంధిత అధికారులకు చేతుల మార్పిడి జరుగుతుందన్న అనుమానాలు ప్రచారం అవుతున్నాయి.

## అసలు ఏది నిజం?

వాల్టా చట్టానికి లోబడి పోలీసు అధికారులు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుంటున్నారా? సంబంధిత రెవెన్యూ అధికారులు మాత్రం తమకేమీ పట్టింపు లేనట్లుగా మరి అధ్వానంగా వ్యవహరిస్తున్నారు. పోలీసు అధికారులు ఏమో ట్రాక్టర్లను అడ్డుకొని అదుపులోకి తీసుకుంటున్నారు. కేసులు పెట్టి అక్రమార్కులు చేస్తున్న పనులు ప్రభుత్వ వ్యతిరేకమని అవగాహన కల్పిస్తున్నారు. తమకున్న పనులు చాలవంటూ పోలీస్ అధికారులు ఇసుక ట్రాక్టర్లు పట్టుకుని అక్రమ రవాణా అడ్డుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారా? మైనింగ్ అధికారులు తవ్వకాల నిర్వాహకులతో చేతులు కలిపి అంతర్గతంగా ప్రోత్సహిస్తున్నారా? అసలు ఏది నిజం అన్న విషయం తెలియల్సి ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ తవ్వకాల నిర్వహణపై దృష్టి పెట్టి, విధ్వంసం అవుతున్న వ్యవసాయ భూములను పరిరక్షించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## అంతర్గత ప్రోత్సాహమే కారణమా?


భూమిలో నీటి శాతం తగ్గిపోయి వ్యవసాయానికి ఆటంకం ఏర్పడుతుందని రైతులు చేసిన ఫిర్యాదు మేరకు గత ప్రభుత్వాలు ఇసుక రవాణాను నిషేధించారు. అయినప్పటికీ అధికారికంగా మాత్రమే నిషేధించబడింది తప్ప ఏ ఒక్క రోజు రవాణా అడ్డుకున్న ప్రసక్తే లేకపోయింది. దీన్నిబట్టి సంబంధిత మైనింగ్ అధికారులు ఆక్రమార్కులతో చేతులు కలిపి అంతర్గతంగా వారికి ప్రోత్సహిస్తున్నట్లు బహిరంగ చర్చ జరుగుతుంది.

---

## పాస్ పోర్టులు తల్లాడలో పోయాయి

### - వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కళావతి దంపతులు




VEMIREDDY
SRINIVASA REDDY
INDIAN M 02/07/1972
CHINTHAGUDEM, TELANGANA
HYDERABAD
17/05/2018 16/05/2028
S 1073663
DVEMIREDDY<<SRINIVASA<REDDY<<<<<<<<<<<<<
3663<4IND7207026M2805162<<<<<<<<<<<<<<8

తల్లాడ, డిసెంబర్ 16,(జర్నలిస్ట్ వార్త): విదేశీకి వెళ్లే పాస్ పోర్టులు తల్లాడ మండల పరిసర ప్రాంతంలో సోమవారం పోయాయి. ఎవరికైనా దొరికితే సమాచారం అందించాలని వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కళావతి దంపతులు కోరారు. పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామానికి చెందిన వేమిరెడ్డి శ్రీనివాస రెడ్డి, కళావతి దంపతులకు తల్లాడలో బంధువులు ఉన్నారు. ఇటీవల తల్లాడలో జరిగిన చండీయాగానికి వారిని ఆహ్వానించడంతో ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. ఈ నేపథ్యంలో బైక్ పై వస్తుండగా వారి బైక్ లో ఉన్న పాస్ పోర్టులు తల్లాడ పరిసర ప్రాంతాల్లో పోయినట్లు తెలిపారు. భార్య, భర్తలు ఇరువురికి సంబంధించిన పాస్ పోర్టులు కనిపించలేదు. శ్రీనివాస్ రెడ్డి పాస్ పోర్ట్ నెంబర్ ఎస్1073663, కళావతి పాస్ పోర్ట్ ఆర్ 6860755 నెంబర్లుగా వారు పేర్కొన్నారు. ఎవరికైనా దొరికితే తల్లాడలోని రెడ్డి మెడికల్ షాపులో అందించగలరని అన్నారు. వారికి తగిన పారితోషకం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ 9985615615 అందించాలని విజ్ఞప్తి చేశారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



రాయపర్తి, డిసెంబర్ 16,(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండలం ఏకే త%శీ%డా గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు భాధ్యా నాయక్ అన్న కూతురు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం బాధిత కుటుంబాన్ని రాయపర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నరేందర్ రావు, తీగల సాయిలు, మల్యాల నరసింహమూర్తి, పీరని ప్రవీణ్, హలవత్ ప్రవీణ్, సోమ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం

### - సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక

**రంగారెడ్డి, డిసెంబర్ 16 ,(జర్నలిస్ట్ వార్త):**



రంగారెడ్డి జిల్లాలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులను సోమవారం ఎన్నుకున్నారు. రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులుగా రామగళ్ళ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మల్లం శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షురాలిగా వేముల పుష్పలత, సంయుక్త కార్యదర్శిగా దీపక్ కులకర్ణి, గ్రేటర్ హైదరాబాద్ అధికార ప్రతినిధిగా రాసునూరి లక్ష్మణ్ లను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి తెలిపారు. అనంతరం ఎన్నికైన సభ్యులకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పకడ్బందీగా అమలు చేయాలాన్నారు. ఆర్టిఐ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలుకోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాలని, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు, ప్రాణహాని ఉన్నప్పుడు కేవలం 48 గంటల్లోనే సమాచారం అధికారులు ఇవ్వాలని అన్నారు. సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రమని ప్రజలతోపాటు అధికారులు కూడా ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ పంచాయతి నుండి మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని 30 రోజుల్లో సమాచారం తీసుకోవచ్చని అన్నారు. ఈ చట్టాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని, దుర్వినియోగం చేయకూడదని, అవసరమైన సమాచారం మేరకే ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం తీసుకోవాలని సూచించారు. ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీలు మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రతి పౌరుడు దరఖాస్తు చేసుకొని తనిఖీ చేయవచ్చన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెన్నెముకైన సమాచార హక్కు చట్టం 2005 కు సంబందించిన 4 (1) బి సంబంధించిన 17 అంశాల సమాచారం, రిజిస్టర్ 1, రిజిస్టర్ 2 న గల కాపీలను ఉచితంగా, స్వచ్ఛందంగా ప్రజలకు కోరినప్పుడు అధికారులు ఇవ్వాలని అన్నారు. మూడో వ్యక్తి సమాచారం విషయంలో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే సమాచారం అయితే సెక్షన్ 11 (1) ప్రకారంగా దరఖాస్తుదారునికి అధికారులు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇవ్వని అధికారులకు కనిష్టంగా 250 నుండి గరిష్టంగా 25 వేల వరకు జరిమానాలు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ విధిస్తారు అని అన్నారు.సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సిబిఐ, సిఐడి, కోర్టు జడ్జిమెంట్, దేశ భద్రత సమాచారం, పోలీస్ స్టేషన్ భద్రత, ఆయుధాల సమాచారాన్ని మినహాయించబడిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని బయటకు తీయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి, రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శి ఎర్రబెల్లి ప్రగతి,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ముచ్చర్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలు పంపిణీ

### - జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్




వర్ధన్నపేట, డిసెంబర్16,(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో చమక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా ఆంగ్ల వ్యాకరణ (స్పోకెన్ ఇంగ్లీష్) పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, నిర్వాహకులు చమక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు విద్యావేత్త ప్రొఫెసర్ మహమ్మద్ ఆజామ్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అవరోధించాలంటే చదువు ద్వారానే సాధ్యమౌతుందన్నారు. భవిష్యత్తు కాలంలో ప్రపంచంతో పోటీ పడాల్సిన సందర్భం వచ్చినప్పుడు ఇంగ్లీష్ అనేది ఉపయోగపడుతుందన్నారు. అత్యవసరమైన పరిస్థితిలో ఆంగ్లజ్ఞానం లక్ష్యాలను నెరవేర్చుకూనే దిశగా మార్గం చూపెడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ప్రస్తుతం ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారని తెలిపారు. అందువల్ల ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యా వ్యవస్థలో కంప్యూటర్ పై అవగాహన వంటి కోచింగ్, వివిధ రకాల కోర్సులు విద్యార్థులు ప్రాథమిక స్థాయిలోనే అవగాహన కలిగి ఉండాలని అన్నారు. భవిష్య విద్యా విధానానికి తగ్గట్టుగా విద్యను అలవర్చుకోవాలని సూచించారు. కీర్తిశేషులు విద్యావేత్త వెంకట్ నారాయణ జ్ఞాపకార్థం పుస్తకాల పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. చమ్మక్ ఫౌండేషన్ ఇలా ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ చెంగల శ్రీలత, ఉపాధ్యాయులు తాటికాయల కుమార్, పిఈటి ఉపాధ్యాయురాలు, యువజన నాయకులు మరిపట్ల సందీప్, రాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సికేఎం ప్రసూతి ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ

## - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

వరంగల్ బ్యూరో, డిసెంబర్ 16,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ నగరంలోని సికేఎం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఇన్ పేషంట్, ఔట్ పేషంట్, నవజాత శిశువులకు అందిస్తున్న వైద్య సేవలు, గదులతో పాటు ల్యాబ్, పరిపాలన విభాగం, ఆంటీనేటల్ వార్డ్, లేబర్ గది, పోస్ట్ నెటల్ వార్డ్, ఆపరేషన్ థియేటర్, ఫార్మసీ స్టోర్, కిచెన్ గదిని పరిశీలించారు. వైద్య సేవలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా? అంటూ కలెక్టర్ ఆరా తీశారు. సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమీకృత సలహా పరీక్ష(ఐసీటీసీ) కేంద్రాన్ని, అదేవిధంగా ఆసుపత్రిలోని హెచ్ఐవి టెస్ట్ సెంటర్ పరిశీలించారు. ఆసుపత్రిలోని ఐపి, ఓపీ సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలను అందించాలన్నారు. ఆసుపత్రిలో ఏవైన ఇబ్బందులు ఉంటే పరిష్కరించేందుకు చర్యలు చేపడతానని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో వర్తించే వివిధ



జబ్బులకు సంబంధించిన వివరాలతో కూడిన జాబితాను ప్రదర్శించేలా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేశారు.

### రెండు ఓపి కౌంటర్లకు అదనంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలి

ఆసుపత్రికి ప్రతిరోజు 300 మంది పేషంట్లు వస్తున్న క్రమంలో ప్రస్తుతమున్న రెండు ఓపి కౌంటర్లకు అదనంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్ వ్యవస్థ మెరుగుపరుచుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వంటగది కలెక్టర్ స్వయంగా సందర్శించి, సరుకుల నాణ్యత, వండిన వంట పదార్థాలను పరిశీలించారు. ఆసుపత్రి డాక్టర్లతో పాటు సిబ్బంది అందరికీ బయోమెట్రిక్ అటెండెన్స్ తో పాటు ఐడి కార్డులు అందజేయాలన్నారు. ఆసుపత్రి ఇరువైపులా వెంటనే సీసీ కెమెరాలు అమర్చుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పేషెంట్లకు ప్రతి ఔషధం ఆస్పత్రి నుండే అందజేయాలని, బయట నుండి పేషెంట్ల ద్వారా తెప్పించినట్లయితే చర్యలు తీసుకుంటామని



హెచ్చరించారు. ఫార్మసీలో అధికంగా తక్కువగా వినియోగించే ఔషధాల వివరాలు ఫార్మసిస్ట్ ని అడిగి తెలుసుకున్నారు.

### ఆసుపత్రిలో మల్టీ ప్యారామానిటర్ ను ప్రారంభించిన కలెక్టర్

ఆసుపత్రిని, పరిసరాలను పరిశీలించి, పనికిరాని వస్తువులు, పరిసరాలలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. పరిసరాలలో ఎలుకల నివారణ నిమిత్తం కాంక్రీట్ వేయాలని సూచించారు. పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించడంలో భాగంగా వారి సౌకర్యార్థం కావలసిన పరికరాలు, సిబ్బంది తదితర వివరాలను ఉన్నతాధికారులకు పంపుటకు వెంటనే సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్








డాక్టర్ షర్మిల, ఆర్ ఎం ఓ లు డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ సత్య జిత్ రే, ఏవో సాజిద్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల విమర్శలకు చేతలతోనే సమాధానం


- ప్రజా పాలనలో సంక్షేమానికే పెద్ద పీఠ - గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం
- చిల్లర విమర్శలకు ప్రజలే సమాధానం చెప్తారు - మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,
- యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు






వర్ధన్నపేట, డిసెంబర్ 16,(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ రాష్ట్రంలో ప్రజలే మార్పు రావాలని కోరుకోవడం వల్లే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన వర్ధన్నపేట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ నాయకులు బిర్రు రాజు అన్నారు. సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు స్వంత నిధులతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్య నారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం హాజరయ్యారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ 10 సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని, ప్రజలే స్వతంత్రంగా కాంగ్రెస్ పార్టీని ఎన్నుకున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో సంవత్సరకాలం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవాలు నిర్వహిస్తుంటే, ప్రతిపక్ష పార్టీకి ఓర్వలేనితనం పెరిగిపోతుందని తెలిపారు. దేశానికి గ్రామాలే పట్టుకొమ్మని భావించిన ప్రజా ప్రభుత్వం మొట్టమొదటిగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారించిందన్నారు. అందువల్లే గ్రామాల అభివృద్ధికి కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. చేస్తున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వం నిర్వహిస్తున్న విజయోత్సవ కార్యక్రమాలను, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ ప్రజా నమ్మకాన్ని గెలుచుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నిజాయితీని ఓర్వలేని ప్రతిపక్ష పార్టీ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. అలాంటి వారి కారణంగా కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం ఒరిగేదేమీ ఉండదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే బడుగు బలహీన వర్గాల పార్టీగా చరిత్రలోనే పేరుగాంచిందన్నారు. అలాంటి పార్టీపై చిల్లర రాజకీయాలు చేయడం పట్ల జరిగే నష్టం ఏమీ ఉండదని అన్నారు. ప్రజలు కోరుకున్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమం కోసం, ప్రజా శ్రేయస్సు కోసం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ప్రశంసించకపోయిన పర్వాలేదు, పనిగట్టుకుని విమర్శలు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఇప్పటికైనా నీచమైన రాజకీయ పరిణామాలు నిలిపివేస్తూ, పద్ధతులు మార్చుకోవాలని హెచ్చరించారు. లేదంటే రానున్న రోజుల్లో ప్రజలే వారికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటికాయల దిలీప్, జక్కి గోపాల్,సోసైటి డ్కెరెక్టర్ మల్యాల దేవెందర్, జన్నపురెడ్డి సంపత్‌రెడ్డి,ఎండీ జాఫర్,బిర్రు యాకయ్య,గిరగోని యాదగిరి,దొమకొండ ప్రబాకర్, శ్రీపాద శ్రీను,సోమల్ల కుమార్,బోడపట్ల కుమారస్వామి, తోపుచర్ల సంపత్‌రావు,ఆకారపు శంకర్, సోమల్ల మహేందర్, మేకల రాములు, ఆకారపు భిక్షపతి, జడ సాయిలు, దూడయ్య, జడ దూడయ్య. మేకల దేవేంరద్,పిన్నింటి వెంకట్ రెడ్డి,మేకల కుమార్, బిర్రు సురేష్, బిర్రు భాస్కర్, ఆరెల్లి నాగరాజు,మరిపట్ల ప్రశాంత్,తాటికాయల నాగరాజు. గుండేటి శ్రీవకృష్ణ, బిర్రు రమేష్ గ్రామ రైతులు, కార్యకర్తలు , నాయకులు పాల్గోన్నారు.

# ఐనవోలు మల్లికార్జున స్వామివారికి దృష్టి కుంభం



ఐనవోలు, డిసెంబర్ 16,(జర్నలిస్ట్ వార్త): ఐనవోలు మల్లికార్జున స్వామివారికి దృష్టి కుంభంతో స్వామి వారికి దృష్టి తీయడం జరిగిందని సోమవారం ఆలయ కార్యనిర్వాహణ అధికారి అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు. ఉదయం 4 గం: నుండి పూజా కార్యక్రమాలు మొదలుపెట్టి స్వామివారి ఎదురుగా సుమారు మూడు క్వింటాల అన్నం వండి స్వామివారి ఎదురుగా రాసిగా పోసి, వరి గడ్డితో అగ్ని చేసి, మేక పిల్లను ఎదురుగా ఉంచి మొదటిగా స్వామివారి దృష్టి పడేటట్లుగా ఉంచి స్వామివారి దృష్టి కుంభం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం స్వామివారి నిజరూప దర్శనం భక్తులకు కల్పించడం




జరిగిందన్నారు. మాస సంక్రమణ సందర్భంగా గణపతి పూజ పుణ్యాహవాచనం స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, రుద్ర హెూమం ఒగ్గుపూజారులచే పెద్దపట్నం కార్యక్రమాలు నిర్వహించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు దంపతులు, ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్, ముఖ్యార్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, ఐనవోలు





మధుకర్ శర్మ, వేద పారాయణ దారులు గట్టు పురుషోత్తం శర్మ, విక్రాంత్ వినాయక జోషి, అర్చకులు నందనం భానుప్రసాద్ శర్మ, ఉప్పుల శ్రీనివాస్, పాతర్లపాటి నరేష్ శర్మ, నందనం మధు శర్మ, మడికొండ దేవేందర్, ఐనవోలు మాజీ ఎంపీటీసీ బొల్లెపల్లి మధు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ




వర్ధన్నపేట, డిసెంబర్ 16,(జర్నలిస్ట్ వార్త): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ రాష్ట్ర 43వ, రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 23, 24, 25 తేదీలలో సిద్దిపేటలో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా వర్ధన్నపేట శాఖలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బెల్లం కార్తీక్ సోమవారం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు, పూర్వ కార్యకర్తలు, ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నగర కార్యదర్శి జీవన్ సంయుక్త కార్యదర్శి సన్నీ, ముఖ్య కార్యకర్తలు జశ్వంత్, హర్షవర్ధన్, శివాజీ, రోహిత్ తదితరులు ఉన్నారు.





# ధర్నాకు దిగిన మధ్యాహ్న భోజన పథకం కార్మికులు

**- ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్**






**హనుమకొండ బ్యూరో, డిసెంబర్ 16,(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన పథకం కార్మికులు సోమవారం ధర్నాకు దిగారు. వారికి మద్దతుగా సీఐటీయూ కార్మిక సంఘం అండగా నిలిచింది. దీంతో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ప్రభుత్వమే వారిని ఆదుకోవాలని నినాదాలు చేశారు. సిఎం రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి రాకమునుపు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. నెలసరి వేతనాలు 10 వేల రూపాయల చెల్లించాలని డిమాండ్ చేశారు. కొంత సమయం తరువాత సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం వారి నిరసన కార్యక్రమాన్ని విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా పరిధిలోని ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్నం భోజనం కార్మికులు, సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# 'కన్నప్ప' నుంచి మోహన్ లాల్ ఫస్ట్ లుక్

గత వారం రోజులుగా మంచు ఫ్యామిలీ కుటుంబ గొడవల కారణంగా వార్తల్లో నిలుస్తున్న సంగతి తెలిసిందే. అయితే, తాజాగా మంచు కుటుంబం నుంచి ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి కీలక అప్‌డేట్ వచ్చింది. ఇందులో నటిస్తున్న మోహన్ లాల్ పాత్ర తాలూకు ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇక మైథలాజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న చిత్రాన్ని దాదాపు రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో మంచు మోహన్ బాబు నిర్మిస్తున్నారు. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్న ఈ సినిమాకు ముఖేశ్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు.ఈ చిత్రంలో ప్రభాస్, అక్షయ్ కుమార్, శరత్ కుమార్ వంటి భారీ తారాగణం నటిస్తుండడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఇప్పటికే ఈ మూవీ నుంచి మంచు మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు ఇతర కీలక తారాగణం ఫస్ట్ లుక్‌లను మేకర్స్ విడుదల చేశారు. ఇప్పుడు మలయాళం స్టార్ నటుడు మోహన్ లాల్ ఫస్ట్ లుక్‌ను చిత్రబృందం రిలీజ్ చేసింది. ఈ మూవీలో ఆయన 'కిరాట' అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించబోతున్నట్టు మేకర్స్ తెలిపారు. ఇక తాజాగా విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో చూడటానికి ఆయన చాలా గంభీరంగా కనిపిస్తున్నారు.

# అక్కినేని హీరో 'లెనిన్'..?

అఖిల్ అక్కినేని గత ఏడాది 'ఏజెంట్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఆ సినిమా డిజాస్టర్‌గా నిలవడంతో తదుపరి సినిమా కోసం చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడు. 2024లో ఒక్క సినిమాను విడుదల చేయలేక పోయిన అఖిల్ వచ్చే ఏడాదిలో రెండు సినిమాలతో వచ్చే అవకాశాలు ఉన్నాయి. గత కొన్నాళ్ళుగా యూవీ క్రియేషన్స్‌లో ఒక సినిమాను అఖిల్ చేస్తున్నాడనే వార్తలు వస్తున్నాయి. ఆ సినిమా అప్‌డేట్ కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆ సినిమాతో పాటు ఇటీవల వినరో భాగ్యము విష్ణు కథ దర్శకుడు మురళి కిషోర్ దర్శకత్వంలో ఒక సినిమాను చేసేందుకు కమిట్ అయ్యాడు. మురళి కిషోర్ దర్శకత్వంలో అఖిల్ హీరోగా చేయబోతున్న సినిమాను అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌లో నాగార్జున సొంతంగా నిర్మించబోతున్నారు. అఖిల్ హిట్ కొట్టాలనే పట్టుదలతో ఉన్నాడు. ఆ పట్టుదలతోనే సినిమాల ఎంపిక విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఇటీవల ఒక కార్యక్రమంలో నాగార్జున మాట్లాడుతూ హిట్ కొట్టిన తర్వాతే అఖిల్ మీ ముందుకు వస్తాడు అంటూ ప్రకటించాడు. దాంతో అఖిల్ ఈసారి గట్టిగానే ప్రయత్నాలు చేయబోతున్నాడు అనిపిస్తోంది. అఖిల్ అక్కినేని హీరోగా ప్రస్తుతం వస్తున్న సినిమాల కోసం అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటి వరకు అఖిల్ రెండు సినిమాల్లో నటిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. కానీ అధికారిక ప్రకటన మాత్రం రాలేదు. మురళి కిషోర్ దర్శకత్వంలో రూపొందబోతున్న సినిమా కోసం అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ వారు లెనిన్ అనే టైటిల్‌ను రిజిస్టర్ చేయించారు అనే వార్తలు వస్తున్నాయి. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ లెనిన్ టైటిల్‌ను బ్లాక్ చేసిందని సినీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. అందుకే అఖిల్‌ను వచ్చే ఏడాదిలో లెనిన్‌గా చూడబోతున్నామనే వార్తలు వస్తున్నాయి. అతి త్వరలోనే సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలు క్లారిటీ వచ్చే అవకాశాలు ఉన్నాయి. లెనిన్ అనే పవర్ ఫుల్ టైటిల్‌తో అఖిల్‌తో మురళి కిషోర్ ఎలాంటి సినిమాను చేయబోతున్నాడా అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. చిన్న సినిమాను తీసి విమర్శకుల ప్రశంసలు దక్కించుకున్న దర్శకుడు మురళి కిషోర్ ఈ సినిమాతో స్టార్ దర్శకుడిగా మారడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సోషల్ మీడియాలో ఈ కాంబో మూవీ కోసం ఆసక్తిగా ఉన్నామంటూ అక్కినేని ఫ్యాన్స్‌తో పాటు ప్రేక్షకులు కామెంట్స్ చేస్తున్నారు. ముందు ముందు అఖిల్ కెరీర్‌లో ఈ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుంది అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.




# భాగ్యశ్రీ.. సింపుల్ గా

మరాఠీ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే.. మాస్ మహారాజా రవితేజ మూవీతో టాలీవుడ్ సినీ ఇండస్ట్రీకి పరిచయమైన విషయం తెలిసిందే. ఫ్రెండ్స్ ఎంకరేజ్మెంట్ తో మోడలింగ్ లో అడుగుపెట్టి కెరీర్ స్టార్ట్ చేసిన అమ్మడు.. ఆ తర్వాత అనేక బ్రాండ్స్ ను ప్రమోట్ చేశారు. పలు బిజినెస్ యాడ్స్ లో కనిపించి స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకున్నారు. గత ఏడాది బాలీవుడ్ మూవీ యారియన్ -2తో సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ సినిమాలో తన అందం, అభినయంతో మెప్పించారు. చందూ ఛాంపియన్ అనే మరో హిందీ సినిమాలో నటించిన భాగ్యశ్రీ.. మిస్టర్ బచ్చన్ తో తెలుగులోకి వచ్చారు. ఆ సినిమాలో జిక్కీ రోల్ పోషించి తన యాక్టింగ్ తో మంచి ప్రశంసలు అందుకున్నారు. ఆమె హావభావాలతోపాటు డ్యాన్స్ కు టాలీవుడ్ మూవీ లవర్స్ ఫిదా అయ్యారు. మూవీ అనుకున్న స్థాయిలో ఆకట్టుకోకపోయినా.. భాగ్యశ్రీ మాత్రం స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచారు. మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. ఆ తర్వాత ఆమెకు ఆఫర్లు వచ్చినట్లు కనిపించకపోయినా.. రీసెంట్ గా రెండు క్రేజీ ఛాన్సులు అందుకున్నారు. ప్రస్తుతం మాలీవుడ్ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ కాంత మూవీలో హీరోయిన్ గా యాక్ట్ చేస్తున్నారు. పీరియాడికల్ థ్రిల్లర్ జోనర్ లో రూపొందుతున్న ఆ సినిమాలో రానా విలన్ గా నటిస్తున్నారు. అదే సమయంలో యంగ్ హీరో రామ్ పోతినేని సినిమాలో హీరోయిన్ గా కనిపించనున్నారు. రీసెంట్ గా ఆ మూవీ షూటింగ్ స్టార్ట్ అయింది.అయితే సోషల్ మీడియాలో మిగతా హీరోయిన్లలాగా అంతలా యాక్టివ్ గా ఉండరు. అప్పుడప్పుడు మాత్రమే క్రేజీ పిక్స్ ను పోస్ట్ చేస్తుంటారు. కానీ ఓ రేంజ్ లో అలరిస్తుంటారు. తాజాగా కొత్త ఫొటోస్ ను షేర్ చేశారు. వైట్ టాప్, డెనిమ్ జీన్స్ లో దిగిన ట్రెండీ పిక్స్ ను పంచుకున్నారు. ప్రస్తుతం అవి సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. భాగ్యశ్రీ పిక్స్ అదిరిపోయాయని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. సో గ్లామరస్ మేడమ్ అని చెబుతున్నారు. అట్రాక్ట్ అవుతున్నామని అంటున్నారు. లైకులు కొడుతూ షేర్ చేస్తున్నారు. సింపుల్ గా ఉండే సెగలు రేపుతున్నారని రచ్చ రచ్చ చేస్తున్నారు. నెక్ట్స్ మూవీస్ తో మంచి హిట్స్ కొట్టాలని ఆకాంక్షిస్తున్నట్లు చెబుతున్నారు. మరి అమ్మడు తన చేతిలో ఉన్న కొత్త చిత్రాలతో సినీ ప్రియులను ఎలా ఆకట్టుకుంటారో వేచి చూడాలి.



# అగ్రనటుడు ప్రభాస్‌కు షూటింగ్‌లో గాయం



అగ్ర కథానాయకుడు ప్రభాస్ త్రుటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. ఓ సినిమా షూటింగ్‌లో భాగంగా.. ఆయన గాయపడినట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ విషయాన్ని ప్రభాస్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'కల్కి 2898 ఏడీ'. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌గా నిలవడమే కాకుండా రూ.1100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమాను వచ్చే ఏడాది జపాన్‌లో విడుదల చేస్తున్నారు మేకర్స్. జనవరి 3న జపాన్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా జపాన్‌లో ప్రమోషన్స్‌లో పాల్గొనాల్సి ఉంది ప్రభాస్. అయితే తాను ఈ వేడుకకు రాలేకపోతున్నానని ప్రభాస్ వెల్లడించారు. మీరు నాపై చూపిస్తున్న ప్రేమకు, అభిమానాలకు ధన్యవాదాలు. జపాన్‌లోని అభిమానులని కలవాలని ఎప్పటినుంచో అనుకుంటున్నా. కానీ మూవీ షూటింగ్‌లో నా కాలుకు గాయమైంది. దీంతో ఈ జపాన్‌కు రాలేకపోతున్న.. ఈ విషయంలో నన్ను క్షమించండి అంటూ ప్రభాస్ రాసుకోచ్చాడు.

# సల్మాన్ అభిమానులను గుడ్‌న్యూస్

## 27న సికిందర్ టీజర్ రిలీజ్

బాలీవుడ్ స్టార్ యాక్టర్ సల్మాన్ ఖాన్ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం 'సికందర్'. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా 2025 ఈద్ కానుకగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుండగా.. విడుదల తేదీని ప్రకటించాల్సి ఉంది. కాగా అప్‌డేట్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్ కోసం అదిరిపోయే వార్త బయటకు వచ్చింది. సికిందర్ టీజర్ టైం రానే వచ్చింది. సల్మాన్‌ఖాన్ బర్త్ డే సందర్భంగా డిసెంబర్ 27న సికిందర్ టీజర్ విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇంకేంటి మరి సల్లూభాయ్ అభిమానులు డబుల్ సెలబ్రేషన్స్‌కు రెడీగా ఉండండి. ఈ చిత్రంలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. కాజల్ అగర్వాల్ కీలక పాత్రలో నటిస్తోంది. ఈ చిత్రాన్ని నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తుండగా.. పాపులర్ యాక్టర్ సత్యరాజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు.సమాజంలోని అవినీతి, నేరాలకు వ్యతిరేకంగా పోరాడే వ్యక్తి కథ నేపథ్యంలో మురుగదాస్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడని బీటౌన్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. ఓ వైపు ఎమోషన్స్‌ను హైలెట్ చేస్తూనే.. మరోవైపు అభిమానులకు గూస్ బంప్స్ తెప్పించే హై ఆక్టేన్ యాక్షన్ సీక్వెన్స్ ఉండబోతున్నాయట.